## మాస్టర్ అథ్లెటిక్స్ కు 45 మంది ఎంపిక

**విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్:** మాస్టర్ అథ్లెటిక్స్ కు 45 మంది ఎంపిక అయ్యారని కార్య దర్శి ఏ .కృష్ణ తెలిపారు. ఆదివారం ఈమేరకు రాజీవ్ స్టేడియంలో ఎంపికలు నిర్వహించారు. వీరు డిసెంబర్ 14, 15 తేదీల్లో ఎన్టీఆర్ స్టేడియం గుడివాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అథ్లట్ త్రినాధరావు,మజ్జి శంకర్రావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## కవులకు సన్మానం

**విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్:** 57వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక గ్రంథాలయం లో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కవులను సన్మానించారు. ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాశీ విశ్వనాథ్ మాస్టారు వారి ఆధ్వర్యం లో నిర్వహించారు.. కార్యక్రమంలో గ్రంథాల అధికార దామోదర్ శ్రీధర్ పాఠకులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర విజయనగరం

పేజి నెం. 8

సోమవారం 18, నవంబర్ 2024


# ఎస్సీ డ్వాక్రా మహిళలకు శుభవార్త

### పిఎం అజయ్ పథకంతో భారీ రుణాలు

### లక్షనుంచి 3లక్షల వరకు పరిమితి రూ.50వేలు రాయితీ

### త్వరలో అమలుకు జిల్లాలో శ్రీకారం

**విశాలాంధ్ర -విజయనగరం:** డ్వాక్రా సంఘాలలో ఉన్న ఎస్సీ మహిళలకు మంచి శుభవార్తను ప్రభుత్వం తెలియ జేయనుంది. ఆర్థికంగా ఎస్సీ మహిళలను బలోపేతం చేసేదిశగా తగిన రుణాలను అందించేందుకు సిద్ధమవుతోంది. నూతనం గా పిఎం అజయ్ (ప్రధానమంత్రి అనుసుచిత్‌జాతి అభ్యదయ్ యోజన) పథకంలో భాగంగా వేలల్లో కాకుండా లక్షల్లోనే రుణాలు ఇవ్వబోతోంది. అలాగే సబ్సిడీ కూడా రూ.50 వేలు ఇవ్వనుంది. ఇది త్వరలోనే అమలుకు సిద్ధమవుతోంది.

### అమలుకు సిద్ధమవుతున్న అధికారులు

ఏపి ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ఎస్సీ డ్వాక్రా మహిళలకు రుణాలు పొందేలా అవకాశం కల్పించనున్నారు. గతంలో వడ్డీలేని రుణాలు ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం రాయితీతో కూడిన రుణాలను అందించనుంది. రాయితీపోగా మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారులు వడ్డీ లేకుండా కట్టుకోవచ్చు. ఇందుకు సంబంధించిన జిల్లాల వారీగా యూనిట్లను లక్ష్యంగా ప్రభుత్వం విధించింది. ఈ మేరకు ఇప్పటికే జిల్లా అధికారులు మండలాల ఎపిఎంలతో సమావేశం నిర్వహించి అవసరమైన వివరాలను సేకరించారు. ఇచ్చిన లక్ష్యం మేరకు ఎస్సీ లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేస్తున్నారు.

### రుణాలు పొందేదెలా అంటే..

ఈ రుణాలకు కేవలం ఎస్సీ కుటుంబానికి చెందినవారై ఉండాలి. 60ఏళ్ళ వయసు లోపు ఉండాలి. డ్వాక్రా సంఘాలలో సభ్యులై ఉండాలి. ప్రతీ యూనిట్‌కు లక్ష నుంచి 3లక్షల వరకు రుణాన్ని ఇవ్వనున్నారు. ఇందులో రూ.50వేలు రాయితీ ఉంటుంది. లబ్ధిదారులు ముందుగా 10శాతం మొత్తాన్ని సిఇవో సెర్ప్ ఉన్నతి వారి రికవరీ ఖాతాకు జమ చేయాల్సి ఉంటుంది. నాలుగు రకాల వ్యాపారాలకు ప్రాధాన్య తగా గుర్తించి ఈరుణాలను మంజూరుచేస్తారు. వారిలో వ్యవ సాయ రంగం, సేవారంగం, సూక్ష్మ వ్యాపారం, చిన్న తరహాకు సంబంధించిన పరిశ్రమలు వంటివి. వీటిలో లబ్ధిదారుని భాగస్వామ్యంను గుర్తించి రుణానికి ఎంపిక చేస్తారు.

## 27న తెంటు ప్రమాణ స్వీకారోత్సవం

### విజయవంతం చేయండి : ఎమ్మెల్యే బేబీ నాయన

మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు అభినందించిన ఎమ్మెల్యే బేబీ నాయన

**విశాలాంధ్ర -బాడంగి/బొబ్బిలి:** బొబ్బి లి అర్బన్ దెవ లప్‌మెంట్ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు చేవ ట్ట నున్న ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన కార్యకర్తలను కోరారు. మండలం పిన్నవలస సమీపంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు గెస్ట్ హౌస్ ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న బుడ కార్యాలయంలో ఆయన ప్రమాణ స్వీకారం చేపట్ట నున్నారని అన్నా రు. అదేవిధంగా ఆ రోజు నుంచి ఆ పదవులు బాధ్య తలు కూడా చేపడతారని తెలిపారు. ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు తెలుగుదేశం పార్టీకి అందించిన తెంటుకు ఈ పదవిని కట్టబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనాన్ని తెలుగు దేశం పార్టీ శ్రేణులు పాటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వరంతో కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెంటు రవిబాబు. చిరంజీవిరావు, లచ్చుపతుల సత్యం, ఆవు సత్యనారా యణ, పాలవలస గౌరీ, సింగిరెడ్డి భాస్కర తోపాటు పలువురు తెలుగుదేశం సర్పంచులు ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గదబపాలెంలో పూరిల్లు దగ్ధం

**విశాలాంధ్ర-జామి:** మండలంలోని రామయ్యపాలెం పంచాయతీ పరిదిలో ఉన్న గదబపాలెం గిరిజన గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఓపూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. గ్రామంలో అందరూ పనులనిమిత్తం ఇతరప్రాంతాలకు వెళ్లిపోయారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు రేగినట్లుగా తెలుస్తోంది. గ్రామానికి చెందిన ఈదుబిల్లి బోడయ్యకు చెందిన పూరిల్లు దగ్ధమయింది. మంటలను గుర్తించిన స్థానికులు వెంటనే కొత్తవలస ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆపారు. ఈప్రమాదంలో పలు డాక్యుమెంట్లుతోపాటు వంటసామాగ్రి పూర్తిగా కాలిపోయినట్లుగా బాధితులు చెబుతున్నారు. ప్రమాదస్థలాన్ని మండల టీడీపీనేతలు మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు,రాష్ట్ర వెలమ కార్పోరేషన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మిలు సందర్శించి బాధితకుటుంబాన్ని పరామర్శించారు.

## సగం ధరకే పుస్తకాల విక్రయాలు

**విశాలాంధ్ర-విజయనగరం రూరల్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్ & బి కూడలి వద్ద పుస్తక ప్రదర్శన సగం ధరకే పుస్తకాల అమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొత్తలి ఎర్నాయుడు, ఉపాధ్యక్షులు కె.దయానంద్ లు మాట్లాడుతూ పుస్తక పఠనం పట్ల ఆశక్తి తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితిల్లో పఠనాశక్తిని పెంపొందించేందుకు సంఘం తరపున నిరంతరం అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పుస్తక పఠనం విజ్ఞానదాయకమే కాకుండా ఆరోగ్యదాయకమని అన్నారు. ప్రతీ ఒక్కరూ రోజులో కొంత సమయాన్ని పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, అందుబాటులో వున్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాలుగెస్సులరాజు, వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు బి. రామభద్రరాజు, సాయిరెడ్డి, జి. ఎస్. చలం. సీతం కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్.రవికుమార్, సంజయ్, వాకర్స్ క్లబ్ సభ్యులు శ్రీ రామూర్తి, సత్యం, చిరంజీవిరావు, జనార్ధన్, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యధాతధంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ :** శాసనమండలి సభ్యుని ఉపఎన్నిక రద్దయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించడంతో సోమవారం జరగవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక యధాతధంగా నగరపాలక సంస్థ కార్యాలయం నందు సోమవారం నిర్వహించబడును. కావున ప్రజలు తమ సమస్యలను వినతిరూపంలో సమర్పించుకునేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవచ్చని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**విశాలాంధ్ర -బొబ్బిలి :** బాలల దినోత్సవం వేడుకలను కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం ఆనందోబ్రహ్మా డాన్స్ అకాడమీ అధ్యక్షుడు ఏం విజయ మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బొబ్బిలి పరిసర ప్రాంతాల నుంచి పాల్గొన్న 158 మంది విద్యార్థులు జానపద శాస్త్రీయ సినిమా పాటలకు అద్భుతంగా డాన్సులు చేశారు. సబ్ జూనియర్ , జూనియర్, సీనియర్ కేటగిరీలలో మూడు నుంచి 10వ తరగతి విద్యార్థులు డాన్సులలో తన ప్రతిభ పాటలను ప్రదర్శించారు. విజేతలందరికీ, గోల్డ్, సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ ను, ప్రశంస పత్రాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన నంబియార్ వేణుగోపాలరావు, చింత శారదలు అందించారు. న్యాయ నిర్ణేతలు గా జి కొండలరావు, వై వాగ్దేవి, పి లావణ్య వ్యవహరించారు. ఆనందోబ్రహ్మా అకాడమీ సభ్యులు బిజీ గంగాధర్, రాముద్రి, భవాని, కమల్ కుమార్, సత్య, లక్ష్మీ తదితరులు, అన్ని పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజేతలుగా ఆల్ రౌండర్ విభాగాల్లో అభ్యుదయ, శ్రీ చైతన్య, శ్రీ సూర్య, నోబుల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అన్ని విభాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారు.

## బీజెపి బూత్ కమిటీల నియామకంపై చర్చ..

### విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి శ్రీరంగ దనేష్



**విశాలాంధ్ర -వేపాడ:** మండలంలోని 59 పోలింగ్ బూతులకు సంబంధించి బూతు కమిటీల నియామకంపై చర్చించామని విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీరంగ దనేష్ తెలిపారు. ఆదివారం వేపాడ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు లట్టాల పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంకు ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేషు,విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు గోకడ మహేష్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న 9 శక్తి కేంద్రాలలో శక్తి కేంద్ర రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. అలాగే మండలంలో ఉన్న అన్ని బూతులకు. కమిటీలను నియామకంపై చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు కొట్యాడ లోకాభి రామకోటితో పాటు బారతీయ జనతా పార్టీ మండల నాయకులు ఇశ్రాపు రామారావు.రావాడ సన్యాసినాయుడు. తదితర్లు హాజరయ్యారు.

## జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు వైసీపీ కార్యకర్తలు

### - జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసరావు

**విశాలాంధ్ర -చీపురుపల్లి:** విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం లో జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పలువురు జనసేన పార్టీలో చేరారు.. జనసేన పార్టీలోకి చేరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మిషన్ కండువారికి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన గుర్ల మండల పార్టీ అధ్యక్షులు యడ్ల సంతోష్ సమక్షంలో గుర్ల మండలం కలవచర్ల గ్రామానికి చెందిన వైసీపి కార్యకర్తలు పల్లె సత్య నారాయణ, బెవర కూర్మారావు, వై సంతోష్ సారధ్యంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఆదివారం స్థానిక చీపురుపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జ్ విసిరిగిరి శ్రీనివాసరావు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోక ఆహ్వానం పలుకుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలోకి విచ్చే సిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి నీతి నిజాయితీ నిబద్ధతతో ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఆయన స్ఫూర్తితో పార్టీ బలోపేతం చేసే దిశగా కూటమి నాయకులతో సఖ్యత తో మెలగుతూ, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిం చారు. పార్టీ తరపున ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీలోకి ఆహ్వానించిన వారిలో ఎం.సన్యాసిరావు కే మురళీమోహన్ వై శంకర్రావు కే వంశీ బి అనంత్ వై భీమారావు బి హేమంత్ జి శివ ఎన్ అనిల్ కుమార్ ఎన్.గోవింద్ ఆర్ శ్రీను బీ బాలాజీ ఐ హరి కుమార్ ఎం శ్రీనివాసరావు కే గణపతి తదితరులను సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ, జనసేన పార్టీ నాయకులు అట్టాడ కనకంనాయుడు, సారికి రామారావు, రెడ్డి రమణ, కెల్ల నూకరాజు, పాండు, చందక బాల, సిడగం రామచంద్రుడు, నేరేడుబిల్లి సూర్యనారాయణ, సత్య జి, జనసేన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజాం బస్‌స్టేషన్ ప్రాంగణంలో

## మత్తుగా 'మందు నిద్ర'

### ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంతంలో ఆర్టీసీ సిబ్బంది పర్యవేక్షణ లోపం

**విశాలాంధ్ర -రాజాం:** రాజాం పట్టణంలో ఆర్టీసీ బస్‌స్టేషన్ గత ఏడాది ప్రారంభోత్సవం జరగగా గత కొన్నాళ్లు బస్‌స్టేషన్ ప్రాంగణంలో పరిశుభ్రత తోపాటు పరిసర ప్రాంతాలు ఆర్టీసీ సిబ్బంది పర్యవేక్షిస్తుండేవారు. గత కొన్ని రోజులుగా ఆ పరిసరాలలో ఎటువంటి పరిశుభ్రత కానీ పర్యవేక్షణ గాని లేకపోవడంతో మందుబాబులు ఆర్టీసీ బస్టాండ్ లోపల భాగంలో పూటుగా మందు సేవించి వచ్చి నడవలేని పరిస్థితిల్లో అక్కడే నిద్రిస్తూ ప్రయాణాలు సాగించడానికి వచ్చే ప్రయాణికులకు అసౌక ర్యాన్ని గురి చేస్తున్నారు. కొందరు ప్రయాణికులు మద్యం సేవించిన వ్యక్తిని ఈ ప్రాంగణంలో ఉండకూడదు వెళ్లిపో అని కోరగా నేను వెళ్ళను వెళ్తే మీరే వెళ్లిపోండి అంటూ గట్టిగా కేకలు వేయడంతో ఇలాంటి వ్యక్తి తో మనకెందుకులే అని పక్కకు వెళ్లిపోయే ఘటనలు ఈమధ్య అనేకం. నిత్యం విద్యార్థినిలు, మహిళలు ఎంతో మంది ప్రయాణాల కొరకు వస్తూ ఉంటారు. ఇటువంటి వారు ఈ ప్రాంగణంలో ఉండడం వల్ల ఎటువంటి ఘటనలో జరుగుతాయోనని విద్యార్థునిలు, మహిళా ప్రయాణికులు భయపడుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఆర్టీసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఆంధ్ర ఎస్సై సీతారాం

### అక్రమంగా తరలిస్తున్న 28 మద్యం సీసాలు పట్టివేత

**విశాలాంధ్ర-మెంటాడ:** ప్రభుత్వ ఆదేశాను సారంగా గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆంధ్ర ఎస్సై కె.సీతారాం అన్నారు. ఆదివారం అమరాయివలస జయంతి గ్రామాల మధ్య అక్రమంగా తరలిస్తున్న 28 మద్యం సీసాలను పట్టుకున్నారు. ఇప్పలవలస గ్రామానికి చెందిన మహిళ మెంటాడ వై న్స్ షాప్ నుండి మద్యం తరలిస్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆమెను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## రామ్మూర్తినాయుడు మృతికి బేబీనాయన, తెంటు సంతాపం



**విశాలాంధ్ర -బొబ్బిలి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరులు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు గత కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. మరణానికి ప్రగాఢసంతాపం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు(బేబీ నాయన) బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు పార్టీ నాయ కులు, కార్యకర్తలతో కలిసి సంతాపం తెలిపారు.

## రామ్మూర్తి నాయుడు కి ఘన నివాళి



**విశాలాంధ్ర-భోగాపురం:** చంద్రబాబు సోదరుడు చంద్రగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ సభ్యులు నారా రామ్మూర్తి నాయుడు కు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో భోగాపురం మండల పార్టీ కార్యకర్తలు నాయకులు ఘన నివాళులు అర్పించారు. రామ్మూర్తి నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ఆదివారం సాయంత్రం ఆయన చిత్రపటానికి భోగాపురం మండల పార్టీ కార్యాలయంలో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ. క్లస్టర్ ఇంచార్జిలు దాసరి అప్పలస్వామి. పిడుగు తోటరావు. మీడియా ఇంచార్జ్ సిరివురి మౌలివర్మ. బోద్ద హరిబాబు. ఎరుసు అప్పల నరసయ్య. చాకివలస సర్పంచ్ లంక అప్పల నరసయ్య. కొయ్య గురుమూర్తి. తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

## 14 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

### 30 వేల నగదు, 11 మొబైల్ ఫోన్లు స్వాధీనం

**విశాలాంధ్ర - బొబ్బిలి:** మున్సిపాలిటీ పరిధిలో అప్ప య్యపేట శివారులో రాణి తోట వద్ద పేకాట ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ రమేష్ సిబ్బందితో దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 30 వేల నాలుగు వందలు రూపాయల నగదు 11 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ సతీష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రామ్మూర్తి నాయుడు కి ఎమ్మెల్యే కోళ్ల నివాళి



**విశాలాంధ్ర -శృంగవరపుకోట టౌన్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోద రుడు నారా రామ్మూర్తి నాయుడు అకాల మరణానికి చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, ఆమె భర్త కోళ్ల అప్పల రామ్ ప్రసాద్ రామ్మూర్తి నాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చాలా కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందాల అయ్య కోనేరును పదిలపరచుకోవాలి

**విశాలాంధ్ర -విజయనగరం అర్బన్:** చారిత్రక ప్రాశస్త్యం ఉన్న అందాల అయ్య కోనేరును పదిలపరచుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. అయ్య కోనేరును అందంగా తీర్చిదిద్ది, ప్రజా అవసరాల కోసమే వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ కోనేరులో కొంతమంది పూజా సామాగ్రిని, ఇతర నిరుపయోగ వస్తువులను పడవేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకనుండి ఏ ఒక్కరూ అటువంటి చర్యలకు ఉపక్రమిం చకూడదని తెలిపారు. అయ్య కోనేరు ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన నడకదారిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పారు. అందువల్ల నడకదారిలో చెత్తాచెదారాలను వేయరాదని తెలిపారు. చెత్తాచెదారాలు వేసిన వారిపట్ల ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎవరైనా అయ్యకోనేరు లో చెత్తాచెదారాలను వేసినట్లు తమ దృష్టికి వస్తే అట్టివారిపై అపరాద రుసుములు సభలు వసూలు చేస్తామని హెచ్చరించారు.

## ఉత్సాహభరితంగా మాస్టర్ అథ్లెటిక్ ఎంపికలు



**విశాలాంధ్ర-విజయనగరం ఫోర్టు:** రాజీవ్ మైదానంలో మాస్టర్ అట్లాంటిక్ ఎంపికలు నిర్వహించారు 30 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులు సుమారు 50మంది పాల్గొన్నారు .ఇందులో 45 మంది ఎంపికయ్యారు. వీరు డిసెంబర్ 14 ,15 తేదీల లో ఎన్టీఆర్ స్టేడియం గుడివాడ కృష్ణాజిల్లాలో జరుగు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి మలిరెడ్డి కృష్ణ, ఆల్తి త్రినాధరావు, మజ్జి శంకర్రావు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కవి సమ్మేళనం

**విశాలాంధ్ర-తెర్లాం:** తెర్లాం జాతీయ గ్రంథాలయ వారోత్సాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయాధికారి సి.హెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యం లో ఆధివారం నిర్వహించిన కవి సమ్మేళనం ఆకట్టుకుంది. స్థానిక హైస్కూల్ టీచర్ తెలుగు పండిట్ ఎస్.తిరుపతి రావు సోషల్ స్కూల్ అసిట్స్ బి.వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆధునిక సాహిత్యం పై వివరణలు వివిధ రకాల పద్య,గద్యాల పై విశ్లేషణ లను పండితుల మధ్య ఇష్టా గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వై.శ్రీదేవి అంగన్వాడీ టీచర్ , పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చురుగ్గా పార్టీ సభ్యత్వ నమోదు

**విశాలాంధ్ర-గుర్ల:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో చురుగ్గా సాగుతుంది అని ఐటిడిపి అధ్యక్షులు నాగులపల్లి నారాయణరావు అన్నారు ఆదివారం మండలంలో సదానందపురం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో రెడ్డి బంగారునాయుడు, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## గరుగుబిల్లిలో అభివృద్ధి పనులు

**విశాలాంధ్ర-మెరకముడిదాం :** మండలంలో గరుగుబిల్లి పంచాయతీలో పల్లె పండుగ లో భాగంగా, ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులు సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామానికి 14 లక్షలు ఈ అభివృద్ధి పనులకు మంజూరయ్యాయి. ఈ రూ. 14 లక్షలు ఎస్సీ వీధికి ఐదు లక్షలు మరియు గొల్ల వీధికి తొమ్మిది లక్షలు అంచనా విలువతో పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ అభివృద్ధి పనులు చేపడుతుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర-గజపతినగరం:** గణపతినగరం మండల సర్వ సభ్య సమావేశం ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని సమస్యలను సంబంధిత శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. మండలంలోని మధుపడ. కాలం రాజుపేట. పాత శ్రీరంగరాజపురం గ్రామాల సర్పంచులు విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పరిష్కరించాలని నిలదీశారు. ఈ సమావేశం లో ఎంపీడీవో బీ శ్రీలక్ష్మి జడ్పిటిసి గార తౌడు. వైస్ ఎంపీపీ కర్రీ శ్రీదేవి. గెద్ద దమయంతి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా ...

### - తన సహకారం ఎప్పుడూ ఉంటుంది....

### ఏపియూడబ్ల్యూజె వనమహోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ అంబేద్కర్



**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** పాత్రికేయ వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదని అటువంటి వృత్తిలో సేవలందిస్తున్న పాత్రికేయులకు అన్నివిధాలా సహాయ సహకారాలను అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఆదివారం జొన్నవలస సమీపంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనభోజన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజా శ్రేయస్సుకై కృషి చేస్తున్న విలేఖరుల పట్ల తనకు ఎంతో అభిమానం అన్నారు. అక్రిడేషన్లు, ఇళ్ళ స్థలాలు మంజూరు, హెల్త్ ఇన్స్యూరెన్స్ వంటి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విలేఖరులకు అందాల్సిన అన్నివిధాల సౌకర్యాలను కల్పించేందుకు ముందుంటానని తెలిపారు. తాను కూడా ఒకప్పుడు పాత్రికేయ వృత్తిని చేపట్టానని అందువల్లనే ఈ వృత్తి అంటే తనకెంతో గౌరవభావం అని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది విలేఖరులతో తనకు అనుబంధముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరు సంబంధాల శాఖ సహాయ సంచాలకులు డి. రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు తన వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్లు నిబంధనల మేరకు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం పలువురు విలేఖర్లకు సన్మానం చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శివ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు అల్లు సూరిబాబు, కార్య దర్శి ఎం ఎస్ ఎన్ రాజు, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కేజే శర్మ, ప్రధాన కార్యదర్శి సముద్రాల నాగరాజు, సీనియర్ నాయకులు ఎలిశెట్టి సురేష్, వంచాది అప్పారావు, జీవీ ప్రసాద్, రాదా కృష్ణ, పాత్రో, బి డేవిడ్ రాజు ,లింగాల నరసింగరావు, వై ఎస్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కొళాయి పనులు పునః ప్రారంభం

**విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్ :** నిధుల కొరతతో ఆగిన ఇంటింటి కొళాయి పనులు ఎస్ కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి అదేశాలు మేరకు ఇంటింటి కొళాయి పనులను 11,12.వార్డ్ మెంబర్ లు మామిడి కృష్ణవేణి, అనకాపల్లి చెల్లయ్య, ఎంపీటీసీ వాకాడ సింహాచలం ఆదివారం జీసీసి రోడ్డులో పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మామిడి వెంకట రమణ, వాకాడ రమణ,సరిపల్లి సురేష్,ఆదారి దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో దోమల నియంత్రణకై ఫాగింగ్ ప్రక్రియ

**విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ :** నగరంలో దోమల నియంత్రణకై ఫాగింగ్ ప్రక్రియను ప్రజారోగ్య సిబ్బంది ముమ్మరం చేశారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్ల నయ్య ఆదేశాల మేరకు రోజుకొక డివిజన్లో ఫాగింగ్ యంత్రాలతో దోమల నియంత్రణకు చర్యలు చేపడు తున్నారు. ఇందులో భాగంగా దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో ఫాగింగ్ యంత్రాలతో దోమల నియంత్రణకు చర్యలు చేపడు తున్నారు. అలాగే దోమల వృద్ధి కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాం తాలలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నారు. కుంటలు, చెరువులు ఇతర నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటి లార్వా ఆపరేషన్ చేపడు తున్నారు.

## పంచాయితీ సెక్రటరీ ల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**విశాలాంధ్ర-తెర్లాం:** తెర్లాం మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం జరిగాయి.స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరం లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా కర్రి ప్రసాద్ రావు, ఉపాధ్యక్షులు వాకాడ మల్లిఖార్జున రావు, కోశాధికారిగా వెన్నెల హరి, సెక్రటరీ గా హైమావతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరి ఎంపిక పట్ల మండలంలో గల పలు ట్రేడ్ యూనియన్ సంఘాలు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో అధ్యక్షులు కే.ప్రసాదరావు మాట్లాడుతూ సంఘం పట్ల బాధ్యతాయుతంగా ఉంటానని ఎవరికి ఏ విధమైన సమస్యలుంటే పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అతను ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సభ్యులు పంచాయితీ సెక్రటరీ లు ఉన్నారు.

## నారా రామ్మూర్తినాయుడు కి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ శాసనసభ్యుడు నారా రామ్మూర్తి నాయుడు శనివారం మరణించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం నియోజకవర్గం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్ధించారు.

## రామ్మూర్తి నాయుడు కు ఘన నివాళులు

**విశాలాంధ్ర- గజపతి నగరం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో మృతి చెందిన కారణంగా ఆదివారం గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పి వి.వి గోపాల్ రాజు. వివి ప్రదీప్ కుమార్. అభి. అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా టాలెంట్ టెస్ట్ లో స్టేట్ 16వ ర్యాంక్

**విశాలాంధ్ర -మెరకముడిదాం:** మండలంలో గాదెల మర్రివలస గ్రామానికి చెందిన ఐదవ తరగతి చదువుతున్న చల్లా ప్రేమ్ కుమార్ ఆల్ ఇండియా ఎలెంట్స్ ఎంకరేజ్మెంట్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఇండియాలో 2605 ర్యాంకు, జోనల్లో 425 ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకు కైవసం చేసుకోవడంతో గ్రామస్తులు మండల ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు.ప్రేమ్ కుమార్ తల్లిదండ్రులు చల్లా చిన్నప్పల నాయుడు, రమా ఆనందం వ్యక్తం చేశారు ఆయన వ్యాపార రంగంలో,రాజకీయరంగంలో ఉన్నారు.

## నకిలీ బియ్యం పట్టుకున్న పోలీసులు

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** పట్టణంలో ప్రముఖ రైస్ బ్రాండ్లకు చెందిన కవర్లను తీసుకువచ్చి వాటిలో నకిలీ ఖరీదు గల బియ్యం వేస్తూ అమ్మకాలు సాధిస్తున్న ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఒక సేల్స్ మ్యాన్ ఫిర్యాదు మేరకు పట్టణంలో పిడబ్ల్యుడి మార్కెట్లో ఉన్న గోడౌన్లో ఒకటవ పట్టణ ఎస్సై నరేష్ సిబ్బంది తనిఖీలు నిర్వహించగా వాటిలో సుమారు 641 బ్రాండెడ్ కంపెనీలు గల కవర్లలో ఉన్న తక్కువ ధర గల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్సై నరేష్ తెలిపారు

## నిందితుడు బండి రాజీవ్ పై పిడి యాక్టు ప్రయోగం

### ఎస్పీ వకుల్ జిందల్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, పలు కేసుల్లో నిందితుడిగా అరెస్టయిన విజయనగరం పట్టణం పూల్ బాగ్ కాలనీకి చెందిన బండి రాజీవ్ అలియాస్ డాడి (22) అనే వ్యక్తిపై పిడియాక్ట్ ప్రయోగించి, ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా నిర్బందించి, విశాఖపట్నం కేంద్ర కారాగానికి తరలించామని ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విజయనగరం పట్టణం పూల్బాగ్ కాలనీలో నివాసం ఉంటున్న నిందితుడు బండి రాజీవ్ అలియాస్ డాడీ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటుపడి, ప్రజలతో అహంకారంతో దురుసు గా ప్రవర్తిస్తూ, ఇతరులకు హాని కలిగించే విధంగా చిన్న ,చిన్న విషయాలకే గొడవలు పడుతూ, భౌతికదాడులకు పాల్పడుతూ, గత మూడు సంవత్సరాల్లో విజయనగరం 2వ, 1వ పట్టణ, రూరల్ పోలీసు స్టేషను పరిధిలో 12 కేసుల్లో నిందితుడిగా అరెస్టు అయ్యారన్నారు. బండి రాజీవ్ ప్రవర్తన సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా బండి రాజీవ్ పై పి.డి.యాక్టు అమలు చేయాలని కోరుతూ 2వ పట్టణ పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని సిఫార్సు చేస్తూ కలెక్టరు డా. బి.ఆర్. అంబేద్కర్ కు ప్రతిపాదనలు పంపామన్నారు. 2వ పట్టణ పోలీసుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు డా.బి.ఆర్. అంబేద్కరు పరిశీలించి, నిందితుడి ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి, నిందితుడు బండి రాజీవ్ ను నిర్బందించి, విశాఖపట్నం కేంద్ర కార్యాలయంకు తరలిం చాలని ఉత్తర్వులు జారీ చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, చైన్ స్నాచింగ్స్, రోబరీ, గంజా యి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడినా, భూదురాక్రమణలకు పాల్ప డినా, చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతూ, సమాజా నికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. నిందితుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీట్లు ప్రారంభించడం, పి.డి.యాక్టుకు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్భంది స్తామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని, నేర ప్రవృత్తిని విడనాడాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా రాజాం తెలగ కులస్తుల కార్తీక వన మహోత్సవం

### తెలగ సంక్షేమ సంఘం ఐక్యతగా ఉండి తమ హక్కుల్ని కాపాడుకోవాలి

**విశాలాంధ్ర-రాజాం:** రాజాం పట్టణంలో ఆదివారం బొబ్బిలి రోడ్డులో మెంతిపేట అద్దంకి వారి తోటలో తెలగ కులస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన నాయకులు,ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, విజయనగరానికి చెందిన పివిఆర్ తదితరులు విచ్చేశారు. వన మహోత్సవానికి వీరికి కమిటీ సభ్యులు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి దుస్సలువాలతో వీరికి సన్మానించారు. వీరు మాట్లాడుతూ తెలగ సంక్షేమ సంఘం ఐక్యంగా ఉండాలని తమ హక్కులను సాధించు కోవాలని తెలిపారు. తెలగ సంఘం సభ్యులు తమ కుటుంబాలతో వచ్చి ఉల్లాసంగా గడిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. వన సమారాధనల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సుమారు 8,000 వేల మంది వనమోత్సవంలో పాల్గొన్నారు. వన మహోత్సవ ప్రాంగణంలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేయడంతో పలువురు వారి వారి పిల్లలు యొక్క వివరాలు నమోదు చేశారు. తెలగ కులస్తులు అందరూ కలిసి బ్రహ్మాండంగా వనమహోత్సవం జరుపుకున్నారు. ముఖ్యంగా వనమ హోత్సవ కమిటీ సభ్యులు, యువత అందరూ కలిసి వన మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు తగు ఏర్పాటు చేశారు. వనమహోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆదిశేషునికి (నాగేంద్ర స్వామికి) 108 కలశాలతో ఉదకాభిషేకం

**విశాలాంధ్ర -చీపురుపల్లి:** చీపురు పల్లి కార్తీకమాసం మూడో సోమవారం పురస్కరించుకొని శ్రీ దత్తసాయి మందిరంలో ఉదయం 6 గంటల నుండి 7. 30 వరకు సామూహికంగా అష్టోత్తర కలసా భిషేకం ఆదిశేషునికి (నాగేంద్ర స్వామి వారికి) 108 కలశ ములతో ఉదకాభిషేకం చేయడం జరుగుతుంది ఆలయ అర్చకులు మందిర కార్యనిర్వాహకులు తమ్ముడు రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటల నుండి సహస్ర దీపాల అలంకరణ (దీపోత్సవం) వెలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు గ్రామ ప్రజలు యావన్మంది వచ్చి కార్యక్రమంలో పాల్గొని సాయిబాబా వారి తీర్థప్రసాదాలు స్వీకరించి సాయిబాబా కృపకు పాత్రులవుతారని కోరుచున్నాముఅని దత్త సాయి మందిరం సేవకులు అర్చకులు మందిర కార్యనిర్వాహకులు తంగుడు రామకృష్ణారావు తెలియజేసారు.

## పూర్వ విద్యార్థుల అ'పూర్వ' కలయిక

### - 50 ఏళ్ల తర్వాత కలుసుకున్న వైనం..

### - గురవులకు ఘన సన్మానం

**విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్:** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 1976 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 50ఏళ్ల తర్వాత ఒకచోట కలిశారు. ఆదివారం వీరి ఆత్మీయ కలయికకు స్థానిక ప్రభుత్వ పుణ్యగిరి డిగ్రీ కళాశాల వేదికగా మారింది. ఆదివారం ఈ పూర్వ విద్యార్థులను బొండ వెంకటరమణమూర్తి, వసంత వెంకటరమణ, జిఎస్ఎన్ ప్రసాద్, నానిగిరి తులసీదాస్, రెడ్డి వెంకన్న, దొడ్డ నారాయణరావు, ఇంటి రమణ, కెవి రాఘవాచారి, రమేష్ లు కలిసి ఒక్క చోట కలిపారు. అనంతరం 50 సంవత్సరాల తర్వాత కలిసిన వీళ్లు ఒక్కసారిగా తమ చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల రోజుల్లో ఎలా ఉండేవారు, ఎలాంటి పేర్లతో పిలుచుకునేవారు వారు చేసిన తుంటరి పనులు వంటివి చెప్పుకొని మురిసిపోయారు. ఆనాడు చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులతో తిన్న దెబ్బలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఏం చేస్తున్నారు చెప్పుకున్నారు. తమ కుటుంబాలను పరిచయం చేసుకున్నారు. 50 తర్వాత కలుసుకున్న వీరి ముఖంలో ఎంతో ఆనందం సంతోషం కనిపించింది. ఈ కలయిక తమలోని ఎంతో ఆనందం ఆత్మస్థైర్యం నింపిందని ఒకరికొకరు ఆలింగం చేసుకొని చెప్పుకున్నారు. ఇలాగే తమ స్నేహబంధం నూరేళ్లు కొనసాగాలని కోరుకున్నారు. తమను ఒకచోట కల్పిన పూర్వ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. అదేవిధంగా విద్య అభివృద్ధికి సేవ కార్యక్రమాలకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలో చర్చించుకున్నారు. పూర్వ విద్యార్థుల సందడితో ఈ ప్రాంతం ఎంతో సందడిగా మారింది. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు.

## ముగిసిన సిపిఎం జిల్లా మహాసభలు

### సిపిఎం జిల్లా కార్యదర్శిగా తమ్మినేని సూర్యనారాయణ

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** జిల్లా సిపిఎం కార్యదర్శిగా తమ్మినేని సూర్య నారాయణ ఎన్నిక య్యారు. నగరంలోనీ సీతారాం ఏచూరీ నగర్లో బుద్ధదేవ్ భట్టాచార్య,రుద్రరాజు సత్యన్నా రాయణ రాజు ప్రాంగణంలో రెండు రోజులుగా జరుగుతున్న సిపిఎం జిల్లా మహాసభలు ఆదివారంతో ముగిశాయి.చివరి రోజు జరిగిన ప్రతినిధులు సభలో జిల్లా నూతన కమిటీనీ మహాసభ ఎన్నుకుంది. 14 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నికైంది.జిల్లా కార్యదర్శిగా తమ్మినేని సూర్యనారాయణ మరల మహాసభ ఎన్నుకుంది.కార్యదర్శివర్గ సభ్యులుగా రెడ్డి శంకరరావు,టి వి రమణ,పి.శంకరరావు, వి.లక్ష్మి ఎన్నిక కాగా జిల్లా కమిటీ సభ్యులుగా ఏ.జగన్మోహన్, జి శ్రీనివాస్,గాడి అప్పారావు, పి రమణమ్మ, కె సురేష్ ,సిహెచ్ వెంకటేష్, వీఆర్ గోపాల్, బి రాంబాబులుఎన్నికయ్యారు.సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, లోకనాధం, రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యారావు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి అతుల్ ఆటోస్ ఉపయోగం

### నేషనల్ సేల్స్ హెడ్ రాజేష్ రంజన్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** సామాన్య,పేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి ఉపకరించేలా అందుబాటు ధరలతో ఆటోలను అతుల్ ఆటోస్ రూపొందించిందని, అతుల్ ఆటో నేషనల్ సేల్స్ హెడ్ రాజేష్ రంజన్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ముడిదాం జంక్షన్ లో అతుల్ ఆటో షోరూం ప్రారంభోత్సవం జరిగింది. రాజేష్ రంజన్ తోపాటు రామ్ కోర్ మేనేజింగ్ పార్ట్ ర్నర్ ప్రకాష్ రావు హాజరై ఈ షోరూమ్ ని ప్రారంభించారు. అనంతరం ఆటో లను ఆవిష్కరించి మొదటి కస్టమర్లకు తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనాలను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఆటోలను నిరుద్యోగ యువతకు డిస్కౌంట్ ధరలకు అందిస్తామన్నారు. వినియోగదారులకు విస్తృతంగా సేవలు అందించడం కోసం మిగతా ప్రాంతాల్లో 6 నూతన బ్రాంచ్ లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ శాఖలన్నీ 30-40 కిలో మీటర్ల మధ్యలో ఏర్పాటు చేసి కస్టమర్లకు అందుబాటులో ఉంటాయన్నారు. వినియోగదారులు తమసేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. నేషనల్ సేల్స్ మేనేజర్ యోగేష్ రంజన్, మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలలో వివిధ రకాల మోడల్స్ అతుల్ ఆటో లో లభ్యం అవుతాయి అని పేర్కొన్నారు. అతుల్ ఆటో జోనల్ మేనేజర్ రామారావు మాట్లాడుతూ డబుల్ బ్యాటరీతో తీర్చిదిద్దిన ఈ వాహనాలు 200 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని అన్నారు. రామ్ కోర్ డీలర్స్ ప్రతినిధులు, అతుల్ ఆటో మోటార్స్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా గుంటుబోయిన

**విశాలాంధ్ర -విజయనగరం టౌన్:** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గుం టుబోయిన కూర్మారావు యాదవ్ నియమి స్తున్నట్టు గౌరవ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య ఉత్తర్వులు అందజేయడం జరి గింది. ఈ సందర్భంగా కుర్మారావు యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత కీలక మైన బాధ్యతను అప్పగించినందుకు సంతోషి స్తూ రాష్ట్ర అధ్యక్షులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అదేవిధంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం బాధ్యతను నెరవేరుస్తూ నా వంతు సంఘం కోసం కృషి చేస్తానని తెలియజేస్తున్నాను నాతోటి సంఘ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## వీనులవిందుగా పద్మశ్రీ ఘంటసాల స్వరాలయం

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** పట్ట ణంలోని బుక్కావీధి .(కొత్తపేట) ఆర్యసోమ యాజుల కాశీపతిరావు స్మారక భవనం ధవళ కనకవేదికపై ఆదివారం పద్మశ్రీ ఘంటసాల స్వరాలయం విజయనగరం ఆధ్వర్యంలో నిర్వహించిన సాలూరు రాజేశ్వరరావు ఘంటసాల సంగీత సంధ్యా కార్యక్రమం రసజ్ఞులనుఆద్యంతం అలరించింది. ముందుగా సంస్థ అధ్యక్షుడు ధవళ సర్వేశ్వరరావు, సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య, ధవళ విశ్వకుమార్ సంస్థ ప్రతినిధులు సన్యాసిరావు, తదితరులు జ్యోతి ప్రకాశంలో పాల్గొన్నారు. అనంతరం గాయనీ గాయకులు హారిక, లక్ష్మి,రాధ, కుమారి భార్గవి,ధవళవిశ్వకుమార్, డి.సర్వేశ్వరరావు, ఆచంట శ్రీనివాస్, ప్రసాదుల సూర్యనారాయణ లు మ్రోగింది కళ్యాణ వీణతో ప్రారంభించారు హారిక, మహేశ్వరరావులు ఇద్దరు మిత్రులు చిత్రం లో పాటలతో అలవోకగా గానం చేసారు. ఆహ్లాదకరమైన వాతావరణం లో జరిగిన ఈకార్యక్రమం ఒక మేలిమి గుర్తుగా నిలిచింది.నేమాని జోగారావు సంగీత సారధ్యం వహించారు.